# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**పత్రికా ప్రకటన.** తేదీ.**<u>19.06.2025</u>**.

**<u>బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి 03 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 20000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి. భవాని గారు.</u>**

మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది ఫోటోగ్రాఫర్ గా జీవనం సాగిస్తున్నట్లు,ఫిర్యాది భార్య టీచర్ జాబ్ కోసం శిక్షణ తీసుకునే క్రమంలో భద్రది కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాకు చెందిన బొల్లవరపు ప్రసాద్ (36 సం) అనే వ్యక్తి పరిచయం అయినట్లు ఇంటిలో మనిషిగా ఉంటూ ఉండేవాడని, అప్పుడప్పుడు ఇంటికి వస్తుండేవాడని, ఫిర్యాది కుమార్తె టెన్త్ క్లాస్ చదువుతున్నట్లు, కొద్ది రోజులు గా సదరు బాలిక ఎవ్వరితో మాట్లాడకుండా ముభావంగా ఉంటున్నట్లు, ఏమిటా అని కనుకోవడానికి బయటకు తీసుకు వెళ్లి ఫిర్యాది అడుగగా గత డిసెంబర్ నెలలో ఇంటిలో ఒంటరిగా ఉన్న సమయంలో ప్రసాద్ అంకుల్ ఎక్కడపడితే అక్కడ అసభ్యకరంగా తాకినట్లు, ఎవరికైనా చెపితే మీ అమ్మ నాన్నలను చంపుతాను అని చెప్పి బెదిరించినట్లు, చెప్పగా సదరు సంఘటనపై మాచవరం పోలీసు స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు చేయగా పోలీసు వారు క్రైమ్ నెంబర్ **<u>211/ 2019</u>** U/s 354(A),506 IPC & sec 8 of POCSO act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

ధర్యాప్తు అనంతరం ది **<u>30.05.2019</u>** తేదీన నిందితుడైన భద్రది కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం ఏరియాకు చెందిన బొల్లవరపు ప్రసాద్ (36 సం) న్యాయస్థానం నుండి బెయిల్ తెచ్చుకున్నారు. అనంతరం పోలీస్ వారు చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడు అయిన బొల్లవరపు ప్రసద్ (41 సం) పై నేరం ఋజువైనందున ది.<u>19.06.2025</u> వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 03 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 20000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వి.కృష్ణ వేణి గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు అప్పటి మాచవరం ఎస్.ఐ. రమేష్ గారు, మాచవరం మహిళా ఎస్.ఐ.అనూష గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 8 మంది సాక్షులను విచారించడం జరిగింది.

* * *